# పై అంతస్తు

చెన్ను సుశీలారామం




"ఎవరూ...నువ్వా అన్నయ్యా...ఇంత కాలానికి గుర్తుకొచ్చానట్రా నేను? వదినా... పిల్లలూ...కులాసాయేనా?" అన్నగార్కి కాళ్లు కడుక్కోడానికి నీళ్ళిచ్చి...తువ్వాలు అందించింది భాగ్యమ్మ.

"ఆ...అందరూ కులాసాగానే వున్నారమ్మా... ఎప్పుడూ ఏవో పొలం పన్లు వుంటూనే వుంటాయి గదా..ఇక ఈ రోజు ఎలాగో తీరిక చేసుకుని, బైల్దేరి వచ్చాను...ఏమ్మా...బావ ఇంట్లో లేడా?" సోఫాలో కూర్చుంటూ అడిగాడు నారాయణ.

పెద్ద వెండి గ్లాసు నిండుగా మజ్జిగ తెచ్చి అందించింది భాగ్యమ్మ.

"మీ బావ సంగతి అడక్కన్నయ్యా...క్షణం తీరికుండటం లేదు. బిజినెస్ గొడవల్లో పడి తిండీ తిప్పల విషయం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. సంపాదించింది చాలు. ఇంక ఈ వయసులో ఎందుకండీ ఇంత శ్రమ పడ్డం అంటే వినిపించు కోరాయె...అదిగో..నూరేళ్ళాయుషు...మాటల్లోనే వచ్చారు మీ బావ...ఏవిటీ ఇవ్వాళ అటు సూర్యు డిటు ఉదయించాడా ఏం? ఏనాడూ లేంది ఇంత పెందలాడే ఇల్లు గుర్తుకొచ్చిందేం దొరగార్కి?"

"అరె...బావ ఎప్పుడొచ్చాడు? ఇదిగో భాగ్యం ...నీ వేళాకోళం బాణాలు ఆనక సంధిద్దువుగాని అర్జంటుగా నాకో గ్లాసు మజ్జిగ ఫ్రిజ్‌లోది తీసుకు రా. నోరు పిడచగట్టుకు పోతోంది. ఆ ఏంటి బావా...అంతా కులాసానా? హరి పరీక్ష పాసయ్యా డని తెలిసింది. పై చదువులు చదివిస్తావా? ఆడపిల్లలిద్దరికీ ఎక్కడైనా సంబంధాలు చూస్తున్నావా?" భార్య మజ్జిగ తెచ్చివ్వడంతో మాట్లాడ్డం ఆపి గ్లాసందుకున్నాడు నర్సింహం.

"నీకు తెలియందేవుంది బావా...ఒక దగ్గరుంది మరో దగ్గర లేదు అనకుండా...అంటు జాడ్యంలా...ఈ కట్నాల మహమ్మారి అన్ని చోట్లా వుంది గదా...ఆడపిల్లలకీ రోజుల్లో పెళ్ళి చెయ్యడమంటే కత్తి మీద సాముగా వుంది. కాళ్లరిగేలా తిరుగుతున్నా...ఇంకా ఎక్కడా ఏ సంబంధమూ కుదర్లేదు. హరి తెలివైనవాడు...కాని వాడ్ని ఇంకా పై చదువులు చదివించే స్తోమత నాకు లేదు. ఏవో బ్యాంకు పరీక్షలు రాశాడు మొన్న. తప్పకుండా సెలక్టవుతానంటున్నాడు..."

"అది మంచి పద్ధతి బావా...ఎవరి తాహతుకు తగ్గ పన్లు వాళ్లు చేస్తేనే బావుంటుంది. వూర్కే పైఎత్తులకెగిరి ఆనక బోల్తా పడ్తే వున్న పరువు కాస్తా పోతుంది. ఆడపిల్లలక్కూడా ఏవైనా సంబంధాలు చూసి ముడి పెట్టేసెయ్యి. ఇదిగో భాగ్యం! నాకు త్వరగా భోజనం వడ్డించు, అవతల అర్జంటు పనుంది నాకు. అన్నట్లు బావ భోంచేశాడా? లేకుంటే ఇద్దరికీ కలిపి వడ్డించు. ఈ లోపు కాళ్ళు చేతులు కడుక్కొస్తాను నేను..."అక్కడ్నుంచి లేచి వెళ్ళాడు నర్సింహం.

నారాయణ మనస్సు చివుక్కుమంది. కాని పైకి మామూలుగానే వున్నాడు. భోజనానికి రమ్మంటూ చెల్లెలు వచ్చి పిలిచేదాకా ఆలోచిస్తూ వుండిపోయాడు. హడావుడిగా నాలుగు మెతుకులు తిని సాయంత్రం పెందలాడే వస్తానంటూ బైటికెళ్ళిపోయాడు నర్సింహం.

భోజనాలయ్యాక తీరిగ్గా కూర్చున్నారు అన్నా చెల్లెళ్లు. "సుజాతను చదివిస్తున్నారని విన్నాను... నిజమేనామ్మా?" అడిగాడు నారాయణ.

"ఉన్నది ఒక్కగానొక్క పిల్ల...కళకళలాడుతూ ఇంట్లో తిరక్కుండా పొరుగూర్లో హాస్టల్లో వుంచి ఆ చదువెందుకండీ అంటే ఆయన విన్లేదు. ఈ రోజుల్లో డిగ్రీ అన్నా చదకుంటే లాభం లేదంటూ దాన్ని తీసుకెళ్ళి ఏలూరు కాలేజీలో చేర్పించారు. నేనిక్కడ ఈ లంకంత కొంపలో ఒక్కత్తినే బిక్కుబిక్కుమంటూ వుంటున్నాను. ఏం చదువులో ఏమో? చెప్తే వినే రకమా నీ బావ? అది కూడా చదువుకుంటాననే పట్టుబట్టి కూర్చుంది. ఇంక అబ్బా, కూతుళ్ల మాట ఒక్కటైతే జరగని పనే లేదు. ఆ...వదిన ఆరోగ్యం ఎలా వుంది? ఒకసారొచ్చి చూద్దామంటే కొంపలో పనీ లేదు, తీరుబడీ లేదన్నట్లుగా వుంది నా పరిస్థితి. ఎప్పుడూ ఏవో కాగితాలకని, డబ్బుకని, వాటికని, వీటికని ఎవర్నో ఒకర్ని ఇంటికి పంపిస్తూనే వుంటారు. ఆఖరికి ఏం తోచక వూళ్ళో వున్న సినిమాకెళ్లడానిక్కూడా తీరడం లేదంటే నమ్ము. వీలు చూసుకుని ఓ రోజు వస్తానన్నయ్యా...నువ్వు కాస్సేపు నడుం వాల్చు. నోట్లో ముద్ద పడగానే కంటి మీదికి కునుకు వచ్చేస్తుంది. ఒక్క పది నిమిషాలు అలా మంచం మీద వాలకపోతే తల నొప్పి పట్టుకు చంపేస్తుంది. నువ్వు కూడా కాస్సేపు పడుకో అన్నయ్యా..."ఆవలిస్తూ అక్కడ్నుంచి లేచి వెళ్లింది భాగ్యమ్మ.

రాత్రి ఎనిమిది గంటలవుతుండగా ఇంటికి చేరాడు నర్సింహం. వూళ్లోకెళ్ళి అటు ఇటు తిరిగి నారాయణ కూడా అప్పుడే వచ్చాడు. అంతా భోం చేసి హాల్లో కూర్చున్నారు.


ఇంక నాన్చడం బావుండదు...వచ్చిన పని తేల్చుకుని తెల్లారిగట్ల బండికెళ్లిపోవచ్చని నిర్ణయించుకుని నోరు విప్పాడు నారాయణ.

"బావా...తెల్లార్తూనే ఏవో పన్లు మీద నువ్వు బైటికెళ్లిపోతావు. నాకూ అవతల చేలో మందు చల్లే పనుంది. నేనూ తెల్లారగట్ల బండికెళ్లిపోతాను. ఇంక..ఇంత అకస్మాత్తుగా నేను వచ్చిన పని..హరి పెళ్లి విషయం మాట్లాడ్డానికి. మీ చెల్లెలు ఆరోగ్యం అంతంత మాత్రంగానే వుంటోంది. కొడుకు పెళ్లి చేసి కోడల్ని ఇంటికి తెచ్చుకోవాలని దానికి మహా ఆరాటంగా వుంది. వచ్చే నెల్లో మంచి ముహూర్తాలున్నాయని శాస్త్రిగారు చెప్పారు. నీతో సంప్రదించి ముహూర్తం పెట్టుకుంటే బావుంటుందని వచ్చాను..."

"హరికి పెళ్లి ముహూర్తం పెట్టుకోడానికి నాతో సంప్రదించాల్సిన అవసరం ఏంటి బావా? ఐతే ఏ వూరి పిల్లను ఖాయం చేశారు?" నర్సింహం మాటలకు నారాయణ, భాగ్యమ్మ కూడా ఆశ్చర్యంగా అయోమయంగా చూశారు.

"అదేంటండీ...కొత్తగా మాట్లాడుతున్నారు? ఏ వూరి పిల్లనో ఖాయం చేయడం ఏంటి? మన సుజాత ఆ ఇంటికోడలైతేనూ..."

"భాగ్యం నువ్వు కాస్సేపు నోర్మూసుకు నుండు. ఇదిగో బావా! నువ్వు కూడా నీ చెల్లిలాగే అభిప్రాయపడుతున్నట్టున్నావు...మన మధ్య దాపరికాలు, పెడర్థాలు వద్దు. వున్నదున్నట్టు చెబుతున్నాను. నా కూతుర్ని నీ ఇంటికి కోడలిగా పంపడం నాకు సుతరామూ ఇష్టం లేదు. ఈ వూళ్లో కల్లా పెద్ద కాంట్రాక్టరు ప్రసాదరావుగారు. ఆయన ఏకైక వారసుడు చక్రవర్తి ఇంజనీరు.



ఫారిన్లో వున్నాడు. రెండేళ్ళలో ఇండియా వస్తాడు. సుజీని అతనికిచ్చి చేస్తానని మాటిచ్చాను. వాళ్ల కోరిక ప్రకారమే దాన్ని డిగ్రీ చదివిస్తున్నాను" చెప్పదలుచుకుంది చెప్పేసి నిదానంగా సిగరెట్ వెలిగించుకున్నాడు నర్సింహం.

ఎటువంటి సన్నాహం లేకుండా శత్రువు వెన్నుపోటు పొడిచినట్టుగా గుక్క తిప్పుకోకుండా వుంది నారాయణకు. కాస్సేపటికి స్థిమిత పడి నోరిప్పాడు...

"మాటిచ్చావా? పదిహేనేళ్లనాడు నాకిచ్చిన మాటకంటే విలువైందా ఇప్పుడు వాళ్లకిచ్చిన మాట? బావా నువ్వేనా ఇలా మాట్లాడుతోంది? నీ కూతురు పుట్టినప్పుడే నా ఇంటి కోడలన్నారు. నా కొడుకుని నీ అల్లుణ్ని చేసుకుంటానని నువ్వే ఎన్ని సార్లో అన్నావు. అందరితోనూ చెప్పావు. ఇప్పుడు ఈ ఐదేళ్లలో నీ పరిస్థితి మారి నువ్వో లక్షాధికారివయ్యాక మేమంతా మరుగున పడిపోయామా? నీ అంత డబ్బు నాకు లేకపోయినా నా కొడుక్కేం లోటో చెప్పు బావా! చిన్నప్పట్నుంచీ హరి నీకు తెలుసు. చంద్రుడిలోనైనా మచ్చుంటుంది గాని నా కొడుకులో చిన్న లోపం ఎంచి చూపు...డబ్బు లేకపోవడమే...వాడు నీకు అల్లుడవ్వడానికి అనర్హుడనుకుంటే ప్రపంచంలో అందరూ వున్నవాళ్లుగా పుట్టరు బావా. కాలం కలిసొచ్చి ఎవరో ఒకళ్లు వాళ్లని పైకి తీసుకొచ్చేవాళ్లుంటే తెలివి గల వాళ్లు తమ సమర్థతను నిరూపించు కుంటారు. ఆ తెలివి, సమర్థత నా కొడుక్కి వున్నాయి. కేవలం డబ్బు లేక నా కొడుక్కి నీ కూతుర్నివ్వననడం అన్యాయం బావా..."

"బావా...కొంచెం ఆవేశం తగ్గించుకుని మాట్లాడు. నువ్వన్న మాటలన్నీ సత్యాలే. పెద్ద పెద్ద మహామహులే ఈ క్షణంలో ఇచ్చిన వాగ్దానాల్ని మరుక్షణానికి నిలుపుకోలేకపోతున్నారు. ఇంక నేనెంత? నా మాటెంత? పరిస్థితుల్ని బట్టి నడుచుకోవాలిగాని...ఎప్పుడో ఏదో అన్నామని ఆ మాట పట్టుకుని వేలాడ్డం తెలివి తక్కువతనం. ఇప్పుడూ చెబుతున్నాను. నీ కొడుకు మచ్చలేని చంద్రుడే. కాని ఎవరైనా సరే తమ బిడ్డల్ని వున్నత కుటుంబంలో ఇచ్చి వాళ్లు సుఖంగా, సంతోషంగా వుండాలని కోరుకుంటారు. నాకంటే వున్న వాడింట్లోకి నా కూతుర్ని కోడలుగా పంపిస్తే...నా బిడ్డ సుఖ పడుతుంది కాని...నాకంటే లేని వాడింటికి పంపి...దాని బతుకు సమస్యల వలయం చెయ్యలేను..."

## హైకూలు
### (హాసపర్వం)

చిరునవ్వు
లిపి సరిహద్దులు
చెరుపుకుంది

ఎదురుచూపుల
దోసిట్లోకి
ఒలకబోసిన పటీర జలం

పెదవి జొంపం మీద
విరిసిన
పూవు కదా

నా తెర వొంపుగా
ఒళ్ళు విరుచుకున్న
వయ్యారం

చిగురు పెదవికి
చెలిమి గంధం
పులిమిందా పులక మొగ్గ

పరిచయానికి
ప్రారంభపు
పలకరింత

- సాంధ్యశ్రీ

భర్త ఇంకా ఏదో మాట్లాడబోయేంతలో భాగ్యమ్మ అందుకుంది..."ఏవండీ! పిల్లల చిన్నప్పట్నుండీ అనుకుంటున్నాం. ఇప్పుడు మీరిలా మాట్లాడ్డం అన్యాయమండీ..నాకు మా అన్నయ్య తప్ప పుట్టింట ఎవరున్నారు చెప్పండి? ఈ విధంగానైనా మేం ఒకరికొకరం దూరమవ్వకుండా వుంటామనుకున్నాం. మీరిలా మాట్లాడతారని నేను అనుకోలేదు. మా అన్నయ్య మీ అంతస్తుకు తగ్గవాడు కాకపోయినా... మనకుంటే మనల్లుడికి వున్నట్టుకాదా?"

"భాగ్యం! చెప్పడం అయిందా? ఇంకేమైనా మిగిలుందా? నీకు నీ అన్నగారి మీద అభిమానం ఉండడం సబబే. అలాగని ఆ అభిమానం నిలుపుకోడానికి ఒకరికొకరం వియ్యమే అందుకోనక్కర్లేదు. కావాలంటే నీకు తోచినంత ఆర్థిక సాయం చెయ్యి వాళ్లకు. అంతేగాని... నలుగుర్లోనూ గుర్తింపుకొచ్చిన నా పరువును పెంచుకోడానికి ప్రయత్నిస్తాను గాని ఇంకా దిగజారేట్టు చూడను..."

నర్సింహం మాటలకు నారాయణలో కోపం తారాస్థాయికి చేరింది...భుజం మీది కండువా గట్టిగా దులిపి వేసుకుంటూ విసురుగా పైకి లేచి నిలబడ్డాడు. "బావా! నోటికొచ్చినట్లు మాట్లాడకు. ఐనా ఇది నీ తప్పు కాదులే. నడమంత్రపు సిరి నిన్నిలా మాట్లాడిస్తోంది. నాతో వియ్యమందితే నీ పరువు దిగజార్తుందా? నేనేనా అంత పరువు లేని వాణ్ని? నేనేం పరువు తక్కువ పన్లు చెయ్యలేదే...ఎవరి సంసారాలు కూల్చలేదే? ఎవరి నెత్తినా చేతులు పెట్టలేదే? ఎవరి నోట్లోనూ మట్టి కొట్టలేదే...నీ దృష్టిలో డబ్బు లేని వాళ్లంతా పరువు తక్కువ వాళ్లన్నమాట! అలాగైతే ఆ డబ్బు నీ దగ్గర జేరి ఐదేళ్లేగా అయ్యింది? అంత క్రితం నీ పరువునంతా ఏ తుంగలో తొక్కావు? నా చెల్లి ముఖం చూసి ఇంత మాట్లాడాను గాని నా కొడుక్కేవయ్యా...వాడు మగాడు...వాడికి పెళ్లిగాకపోదు...నీ సిరి సంపద చూసి గాదు నీ కూతుర్నడుగుతూంట...మాటకు కట్టుబడి..ఆ మాట నిలువుకోడాన్కి...నీ కాళ్ల దగ్గరకొచ్చి అడిగాను. కాని నీ కళ్లు ఇంత నెత్తి మీదుంటాయని ముందుగానే తెలిస్తే...ఇంత దూరం రాకపోదును..."

"బావా! హద్దు మీరి మాట్లాడుతున్నావు. కాస్త నోరు సంభాళించుకోడం మంచిది. నా సిరిసంపదను చూసే నా బిడ్డనడగడానికొచ్చావు. దానికే అందంగా మాట నిలబెట్టుకోడం అన్న పదాన్ని వుపయోగించావు. ఇప్పుడు నేనే గనక నీకంటే తక్కువ స్థాయిలో వుంటే నీ కంటికి నేను ఆనేవాడినా? నీతులు చెప్పడం కాదు. చేసి చూపించాలి. నీ బావమరిది కూతురు కుందనపు బొమ్మలా వుంటుంది. కాని వాళ్లకు డబ్బు లేదని పైసా కట్నం రాదనే కారణం వల్లనేగా నీ బావమరిది నీ ఇంటి చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా కాదు కూడదని ఖచ్చితంగా చెప్పేసి నా ఇంటికొచ్చావు? నాకన్నీ తెలుసుబావా... నీకు నీ చెల్లి కూతురెంతో... మీ ఆవిడకు ఆవిడ అన్న కూతురూ అంతే కదా? డబ్బుతో నీకు ప్రమేయం లేనప్పుడు తల్లి లేని ఆ పిల్లను నీ ఇంటి కోడల్ని చేసుకోచ్చుగదా? బావా ఈ విషయమై ఇంక మన మధ్య మాటలనవసరం. దీని గురించి మన సంబంధ బాంధవ్యాలు తెంచేసుకోనక్కర్లేదు. దీని విషయం దాన్దే. ఎదిగిన కూతురు గాని, కొడుకు గాని ఇంట వుంటే ఎన్నో సంబంధాలొస్తుంటాయ్. కాని వచ్చినవన్నీ కుదరవుగదా... ఎవరికెవరు

**వనితా లోకం**

# ఆడాళ్లూ మీకు జోహార్లు


**కాకాని కోమల**

## ధైర్యే సాహసే లక్ష్మీ...

రౌడీలు ఏడిపిస్తున్నారనో, ఎవరో బెదిరిస్తున్నారనో స్త్రీలు భయపడి ఏడిచే రోజులు పోయాయి. తమకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి చట్టాన్ని ఉపయోగించుకునే రోజులు వచ్చాయి అనటానికి నేడు ఎన్నో నిదర్శనాలు.

ఫిర్‌జాదిగూడా విష్ణుపురి ఎన్‌క్లేవ్‌లో నివశిస్తున్న కృష్ణవేణి ఇంటి నుండి వచ్చే డ్రైనేజీ విషయంలో తలెత్తిన వివాదం కారణంగా అదే గ్రామంలో నివసిస్తున్న ఎం.డి.జమాల్, అన్న కొడుకు ఎం.డి. అక్తర్ కృష్ణవేణితో గొడవకి దిగారు. ఇంట్లో వస్తువులను బయట పడేసి బీభత్సం సృష్టించారు. అంతేకాక ఆమెని చంపుతామని బెదిరించారు.

కృష్ణవేణి భయపడి వీళ్ళతో కాళ్ళబేరానికి వచ్చింది అని అనుకుంటున్నారా? ఠార్.... ఠార్... అదేం కాదండి. తిన్నగా పోయి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వాళ్ళని పిలుచుకొచ్చి ఎం.డి. అక్తర్ ఎం.డి. జమాల్ చేసిన బీభత్సాన్ని చూపించింది. వెంటనే పోలీసులు ఆ ఇద్దరు రౌడీలని అరెస్టుచేసి రిమాండు చేశారు. పైగా ఎస్.ఐ. కృష్ణయ్య వెంటనే శ్రద్ధగా దర్యాప్తు కూడా ప్రారంభించి కృష్ణవేణికి న్యాయం జరిపిస్తానని మాట ఇచ్చాడు. ఓ కృష్ణవేణీ నీకు జోహార్లు.



వహ్వా... వహ్వా... అంటూ ఆ వీధి ఆడాళ్ళందరూ ఆమెని ప్రశంసించారు. ❈

రాసిపెట్టి వుంటే అది మనం ఎంత కాదన్నా అవక మానదు. ఒకరి అభిప్రాయాలు ఒకరం తెలుసుకున్నాం...అంతే...

ఈ ప్రసక్తి ఇక్కడితో ఆపేద్దాం. మనం ఎప్పట్లా వుందాం. రా. ఇలా వచ్చి కూర్చో... కంగారు పడి, పౌరుషానికి పోయి ఇప్పుడే ప్రయాణమయి వెళ్లిపోకు. ఉదయం ఐదింటిగ్గాని, నీకు బండి లేదు. అంతవరకూ ఆ రైల్వేస్టేషన్లో పడున్నావంటే... ఆ రైల్వే దోమలు నీకో బోదకాలినో, బోదచెయ్యినో బహుమతిగా ఇచ్చే ప్రమాదం వుంది. ఆ తర్వాత నీ ఇష్టం..." ఎలాంటి తొట్రుపాటూ లేకుండా నిదానంగా, చిద్విలాసంగా జోకులేస్తూ మాట్లాడుతున్న నర్శింహాన్ని చూస్తే ఒళ్ళు రగిలిపోతోంది నారాయణకు. మింగాలేక, కక్కాలేక కళ్లనీళ్ళు తుడుచుకుంటూ వుండిపోయింది భాగ్యమ్మ. మారుమాట్లాడకుండా తన పక్కమీదికెళ్ళి, ముసుగెట్టి పడుకున్నాడు నారాయణ. తన్లో తాను నవ్వుకుంటూ అక్కడ్నుంచి కదిలాడు నర్శింహం.

పడుకున్నాడన్న మాటేగాని రెప్ప మూతపడ్డం లేదు నారాయణకు. నర్శింహం పట్ల అతని మనసు కుతకుతలాడిపోతోంది. అతని మాటలు పదే పదే చెవుల్లో హోరుమంటున్నాయి. అతని మాటలు నిజాలైనా ధైర్యంగా పైకి ఒప్పుకోలేకపోతున్నాడు నారాయణ.

"నర్శింహం అన్నట్టు తన భార్య ఆవిడ అన్న కూతుర్ని కోడలిగా చేసుకుందామని ఎంతో ఒత్తిడి తెచ్చింది. తల్లిలేని పిల్లను మేనత్తే కడుపులో దాచుకోవాలంది. కాని ఆ పిల్లను చేసుకుంటే తన కొడుకు పరిస్థితి, తన పరిస్థితి ఏం మారదు. లేనివాడు లేనింటి పిల్లను తెచ్చుకుంటే వాడెప్పటికీ లేనివాడుగానే వుండిపోతాడని తెలుసు.అందుకే బంగారం బొమ్మలాంటి ఆ పిల్లను వదిలేసి దొండ పండులాంటి తన కొడుక్కి కాకి ముక్కులాంటి తన చెల్లి కూతుర్ని ఆస్తి అంతస్తు ఆశించి అడగడానికొచ్చాడు. కాని ఇక్కడ తనకెదురైన దేంటి? తన మనసులోదంతా చదివేసినట్టు, వున్నదున్నట్టుగా మాట్లాడేశాడు నర్శింహం. తన కంటే స్థితిమంతుడైన ఇంట పిల్లను తెచ్చి చేస్తే, తన కొడుకు పరిస్థితి బావుంటుందని తను ఆశ పడితే తమ కంటే మంచి స్థితిలో వున్న ఇంటికి కోడలిగా పంపితే తన కూతురు సుఖ పడు తుందని నర్శింహం ఆశిస్తున్నాడు. అంతా పై ఎత్తుల కెగిరితే, పై అంతస్తుల కెగబాకాలనుకుంటే ఇంక కింది వాళ్ల పరిస్థితేం కావాలి? కాదన్న వాళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసేకంటే తమను కావాలనుకున్నవాళ్లనే తనూ కావాలనుకోవడం ఉత్తమం గదా..."

ఇలా ఆలోచించుకుంటూ నారాయణకు సమాధానం దొరికి ప్రశాంతంగా నిద్రకుపక్రమించాడు. ఇప్పుడతనికి నర్శింహం పట్ల ఎటువంటి కోపమూ లేదు...అతని సంపద పట్ల ఎలాంటి ఆసక్తీ, వ్యామోహమూ లేదు. ❈

